సామాన్యుడి గొంతుకగా.. సామాజిక సమర వేదికగా..
epaper.manachourasta.com

# మన చౌరాస్తా
The Complete News way

సంపుటి : 02 | సంచిక : 120 | గురువారం | 04.09.2025



# సన్నబియ్యం సరఫరా సాఫీగా సాగాలి

## రేషన్ దుకాణాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా తనిఖీలు

**జనగామ, మన చౌరాస్తా :** సన్నబియ్యం సరఫరా సాఫీగా సాగాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. జనగామలోని పలు రేషన్ షాపులను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బియ్యం సరఫరా విషయాలు, బియ్యం క్వాలిటీ గురించి తెలుసుకున్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డుదారులు సన్న బియ్యం పొందాలన్నారు. జిల్లాలోని రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా సమయపాలన పాటిస్తూ రేషన్ షాపులు సకాలంలో తెరిచి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సన్న బియ్యం పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీటీసీ ఎస్ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.






## యువత సన్మార్గంలో నడవాలి

- గణపతి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి
- వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్

2 లో



# రామన్నా.. నాన్న జాగ్రత్త

- పార్టీలో అంతర్గత కుట్రలు
- హరీష్ రావు ట్రబుల్ క్రియేటర్
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

**హైదరాబాద్, మన చౌరాస్తా :**

'నాన్న.. దయచేసి మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి.. రామన్నా.. హరీశ్ రావు, సంతన్నలను పక్కనపెడితేనే పార్టీ బతుకుతది.. లేదంటే మీకు కూడా నా పరిస్థితే ఎదురవుతది.. అన్నా.. నాన్నను జాగ్రత్తగా చూసుకోండి..' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. ప్రాణం పోయినా కేసీఆర్ లేదా కేటీఆర్‌కు హాని జరగాలని కోరుకోనని, ఎన్ని జన్మల పుణ్యం ఉంటే కేసీఆర్ వంటి తండ్రి దొరుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. 'నాన్న.. పార్టీలో అంతర్గత కుట్రలు జరుగుతున్నాయి.. నాలాగే మీరు బలి కావద్దు..' అని సూచించారు. రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ఒకే విమానంలో ప్రయాణించిన తర్వాతే తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్ర ప్రారంభమైందన్నారు. వారి మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆరోపించారు. హరీశ్ రావును ట్రబుల్ షూటర్ కాదు ట్రబుల్ క్రియేటర్ అని కవిత తీవ్రంగా విమర్శించారు. అనేక మంది సీనియర్ నాయకులు జగ్గారెడ్డి, రఘునందన్ రావు, విజయశాంతి, ఈటెల రాజేందర్ వంటి వారు హరీశ్ రావు వల్లే పార్టీకి దూరమయ్యారని అన్నారు. దుబ్బాక ఓటమికి కూడా హరీశ్ రావే కారణమన్నారు.

### పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా...

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పతాక స్థాయికి చేరాయి. కల్వకుంట్ల కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె ప్రధానంగా హరీశ్ రావు, సంతోష్ రావులను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని, ప్రజా సమస్యలపై మాట్లాడితే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలుగా చిత్రీకరించారని ఆమె ఆరోపించారు. పార్టీ పెద్దలు ఈ విషయాలపై పునరాలోచించాలని కోరారు.



# స్వచ్ఛమైన నీటిని అందించాలి

- డీసీపీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం చిటకోడూరు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులతో మాట్లాడుతూ జనగామ పట్టణ ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన నీరు విడుదల చేయాలని సూచించారు. అధికారులు ఎప్పటి కప్పుడు ఫిల్టర్ బెడ్లను పరిశీలించి, తగు జాగ్రత్తలు పాటించి , తాగునీరు విషయంలో అధికారులు శ్రద్ధా చూపి ప్రజలకు నీటి విషయంలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూడాలని సూచనలు చేశారు. ఆయన వెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు, నాయకులు తాటి కుమార్, బనుక ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాశ్ యాదవ్, చిటకోడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, రాజు తదితరులు ఉన్నారు.



# యువత సన్మార్గంలో నడవాలి

- వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్

**జనగామ, మన చౌరాస్తా :**

వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ భక్తులకు సూచించారు. బుధవారం పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో డీసీపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తి మార్గంలో నడిస్తే మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. వేడుకల్లో భాగంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డీసీపీ ప్రారంభించారు. అనంతరం అసోషియేషన్ ప్రెసిడెంట్ బాల్దే దేవేందర్ డీసీపీని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాడూరి వెంకట్ రెడ్డ్, మహేశ్వరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# 5న జీపీఓలకు నియామకపత్రాలు

- సీసీఎల్ఏ లోకేష్ కుమార్
- అభ్యర్థుల తరలింపునకు ఏర్పాట్లు చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షా లోమ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5న హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. జనగామ జిల్లాకి సంబంధించి 117 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని, ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు



# సాయినగర్‌లో అన్నప్రసాదం

**జనగామ, మన చౌరాస్తా :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయి నగర్ కాలనీ గణేష్ యూత్ అసోసియేషన్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గోవర్ధనం వేణుగోపాల్, చామకూర రామ్ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్, రాములు, సాయి, నాగేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పక్కాగా ఉండాలి

## అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

**లింగాల గణపురం, మన చౌరాస్తా:** గణపతి నిమజ్జన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం నెల్లుట్ల గ్రామ పరిధిలోని చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్ల నిర్వహణ పనులను పరిశీలించారు. ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జనగామ రెవెన్యూ డివిషనల్ అధికారి గోపిరామ్ , మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జనగామ తహసీల్దార్ హుస్సేన్ , ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





# గణపయ్యకు 56 రకాల ప్రసాదాలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ముల్కనూర్ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మిత్ర షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడికి 56 రకాల ప్రసాదాలు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహోత్సవంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ గణనాథుడి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని కోరుకుంటున్నామని తెలిపారు




# ప్రజెంటేషన్‌లో ఘనంగా న్యూట్రిషన్ వేడుకలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలోని ప్రజెంటేషన్ పాఠశాల న్యూట్రిషన్ వేడుకలను ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు న్యూట్రిషన్ ఫుడ్ ను సక్రమంగా తీసుకోవాలని విద్యార్థులకు విద్యతో పాటు మంచి పోషకాలను అందివ్వాలని అలా ఉన్నప్పుడే విద్యార్థులు చదువుతో పాటు మంచి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముల్కనూరులో ఆరోగ్యశ్రీ సేవల ఆరంభం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బుధవారం ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, వైద్యులు పాల్గొన్నారు. డాక్టర్ సుధాకర్ మెమోరియల్ ముల్కనూర్ నర్సింగ్ హోమ్ వైద్యుడు తిప్పాలి సుధాకర్ మాట్లాడుతూ "దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు ఆపన్నహస్తం. ఈ పథకం గ్రామీణ ప్రాంతంలోని చివరి నిరుపేద వరకు చేరినప్పుడే నిజమైన ఫలితం దక్కుతుంది. పేదలకు పెద్ద ఆసుపత్రులు అందుబాటులో ఉండకపోవడం వల్ల ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఇప్పుడు ఈ సేవలు గ్రామీణ స్థాయిలో ప్రారంభమవ్వడం ద్వారా వైద్యం అందని వాడెవ్వరూ ఉండరు" అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ "ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టిన డాక్టర్ వైఎస్సార్ దూరదృష్టి, పేదల పట్ల ఆయన చూపిన కరుణకు ఇది నిదర్శనం. రాజకీయాలను పక్కనపెట్టి ఇలాంటి సేవలు అందరికీ చేరేలా కృషి చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత విస్తరించాలి" అని అభిప్రాయపడ్డారు.



# ఘనంగా ఏఐఎస్ఎఫ్ వారోత్సవాలు




**చేర్యాల, మన చౌరాస్తా :** భారతదేశ విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క, విద్యార్థి లోకానికి దిక్సూచి, పోరాటాలే ఊపిరిగా, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం విద్యార్థుల పక్షాన నిలబడుతున్న ఏకైక సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మాత్రమేనని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మంద పవన్ అన్నారు. బుధవారం రోజున ఏఐఎస్ఎఫ్ 90వ వారోత్సవాల ముగింపు సభ సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాత బస్టాండ్ నుంచి పీఎంఆర్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిఎంఆర్ గార్డెన్ లో ఏఐఎస్ఎఫ్ శ్వేతారుణ పతకాన్ని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు మంద పవన్ ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ సమరశీల ఉద్యమాలకు ఊపిరి పోసి, దేశ స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులను ఏకం చేసి బ్రిటిష్ మూకలను ఈ దేశం నుండి తరమడంలో ముందు వరసలో పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్ లోని లక్నో బెనారస్ విశ్వవిద్యాలయం లో 1936 ఆగస్టు 12 వ తేదీన ఆవిర్భవించి నేటి వరకు చదువు పోరాడు నినాదంతో ఉద్యమిస్తున్న సంఘం అని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ మాట్లాడుతూ ఈ దేశంలో గత 90 సంవత్సరాలుగా అఖిల భారత విద్యార్థి సమైక్య విద్యారంగ సమస్యల పరిష్కార ఉద్యమాలే కాకుండా దేశంలో అణిచివేయబడుతున్న అన్ని వర్గాల ప్రజలకు న్యాయమందాలని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో అందరికీ సమాన అవకాశాలు అందాలని పోరాడుతున్న సంఘం అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు అందె అశోక్, ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల, నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శిరీష, జిల్లా నాయకులు బానోతు నవీన్, యాసిన్, భరత్, చేర్యాల మండల నాయకులు ప్రశాంత్, అభినవ్, కానుగుల రమణాకర్, కత్తుల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కవి గాయకుడు పిస్సింటి రత్నం, టీం లీడర్ పిల్లిట్ల శ్యాంసుందర్ అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలో సీజనల్ వ్యాధుల పై బుధవారం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యాలాంటి వ్యాధుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈగలు దోమలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ప్రతి ఇంట్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం తమ పాటలు మాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మడికొండ బాల నరసయ్య, కళాకారులు ససువాల కనకయ్య, గంటే హరిప్రసాద్, పన్నీరు శ్రీనివాస్, తండా బిక్షపతి, ఎల్లా సిద్ధులు, రాచపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.





# మోడల్ స్కూల్ పనులు పూర్తి చేయాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని మోడల్ స్కూల్ లో జరుగుతున్న పనులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం ఆమె ముల్కనూరులో మోడల్ స్కూల్, అంగన్ వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో గ్రామం మొత్తం మురుగునీరు నిలిచిపోతున్న సమస్యను గుర్తించారు. వెంటనే వాటిని వేరే ప్రదేశానికి తరలించేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనుల పట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులను ఏ మాత్రం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా శాఖాధికారులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రకాష్



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇరుగు ప్రకాష్ ను నియమిస్తూ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం ప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, సహకరించిన మండల గ్రామ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియామకమైన ప్రకాష్ కు భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గొల్లపల్లి మల్లేష్, పాండవుల కమలాకర్, మామిడాల కనకయ్య, పర్శయ్య, మంగోలు దాసు, బాబు, తిరుపతి, గద్దదాసు శ్రీను, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా అన్న ప్రసాద వితరణ

**నారాయణపేట, మన చౌరాస్తా :** నారాయణపేట జిల్లా దామర్ గిద్ద మండలం లక్ష్మీపూర్ లో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. విఘ్నేశ్వరా యూత్ ఆధ్వర్యంలో వినాయకుని పూజలు ఘనంగా చేశారు. అన్నప్రసాద దాత కడ్తాలి పద్మమ్మ సాయిలు ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, భగవంతు గౌడ్, శేఖర్, పరామప్ప, నరేష్, వెంకటేష్, విష్ణు పాల్గొన్నారు.



## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన చేర్యాల సీఐ

**చేర్యాల, మన చౌరాస్తా:** చేర్యాలలోని కుడి చెరువు వద్ద నిమజ్జనం చేసే ఏర్పాట్లను బుధవారం రోజున చేర్యాల సిఐ ఎల్.శ్రీను, ఎస్సై వి.నవీన్ సిద్దిపేట సిపి ఆదేశాల మేరకు పరిశీలించారు. నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలను చేపట్టాలని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ఏర్పాట్లు జరిగే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు.






# హాస్టళ్ల నిర్వహణలో అలసత్వం వద్దు

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్, మన చౌరాస్తా :** వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిర్వాహకులను హెచ్చరించారు. మంగళవారం రాత్రి వరంగల్ పట్టణంలోని చింతల్, యాకుబ్ పురాలో గల ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ గురుకులాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరుతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం రాత్రి భోజనం తయారు చేయకపోవడం, భవనంలో అంతర్గత లైటింగ్ లేకపోవడం, గ్రౌండ్ లో వరదనీరు నిల్వ ఉండడం పై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీటీడీఓ సౌజన్య, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, డీసీఓ సురేందర్, ప్రిన్సిపాల్ హేమంత్ ,వైస్ ప్రెన్సిపాల్ మధు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కొమురవెల్లి ఈవోగా వెంకటేశ్



**కొమరవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి దేవస్థాన ఈవోగా టి.వెంకటేష్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈవోగా బాధ్యతలు నిర్వహించిన అన్నపూర్ణ పదవీ విరమణ చెందిన క్రమంలో ఈయనను నూతన ఈవోగా నియమిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకుడు సురేందర్ రెడ్డి, ఎస్టాబ్లిష్మెంట్ గుమాస్తా మధుకర్, అకౌంటెంట్ శంకర్, ఆలయ అర్చకులు వేద పండితులు ఒగ్గు పూజారులు నాయి బ్రాహ్మణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**నర్సంపేట, మన చౌరాస్తా :** నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 245 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 45 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, పీఎసీఎస్ చైర్మన్ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఐక్యతకు ఉత్సవాలు దోహదం : బబ్బూరి

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** మండలం పెద్దమడుర్‌లో శ్రీమల్లికార్జున గజాణన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, విగ్రహ దాత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గణనాథుడి కృపతో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, భక్తి భావనలకు ప్రతీక అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యులు అవ్వడం ఆనందంగా ఉందన్నారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ దంపతులను శాలువాతో సన్మానించారు.





## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి

**కొత్తగూడ, మన చౌరాస్తా :** ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటామని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు. బుధవారం కొత్తగూడ మండలంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, అన్నారు, శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా భక్తుల కు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని, భక్తుల సౌకర్యార్థం గుంజేడు దేవాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్నటువంటి ప్రధాన రహదారులను త్వరలోనే పూర్తి చేస్తామని, ఆయన తెలిపారు. అదేవిధంగా యూరియా పట్ల రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని. రైతులకు సరిపడా యూరియా అందించేందుకు రాత్రి సమయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన యూరియా మనకు సరిపడా రాకపోవడం వల్ల కొరత అనేది ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క, నేను కలిసి కృషి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, ప్రధాన అనుచరుడు ఎస్. కె సల్మాన్ పాషా, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, భూర్క నరేందర్, కళ్యాణ్, బోడ ఈర్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నవరాత్రులు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామలోని స్వర్ణ కళామందిర్ రోడ్డులో గణేష్ మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకల్లో భాగంగా బుధవారం శ్రీలక్ష్మీ షాపింగ్ మాల్ యజమాని భోగ కైలాసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుసుమ మధు, గౌరవ అధ్యక్షులు మల్లేశం, రమేష్, బలరాం, ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ రవి, రాజు, గణేష్, నర్సింలు, రమేష్, మహేందర్, వేణు, సత్తి రెడ్డి, వినోద్ డాక్టర్ రఘు, దోర్నాల రమేష్, అజయ్, ఉజిత్, లోకేష్, ఆంజనేయులు, నాగభూషణం పాల్గొన్నారు.